TELANGANA RISING 2047

# T-SAT టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

జనవరి, 2026

Vol. VIII, Issue 09















## NATIONAL YOUTH DAY

JANUARY 12



టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్లీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్ లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
JANUARY 2026
Vol. VIII, Issue 09
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్



దేశాభివృద్ధిలో చోదకశక్తిగా యువత ముందుండి క్రియాశీలకంగా వ్యవహరిస్తేనే బాధ్యతగల భావిపౌరులుగా వన్నెలీనుతారు! విజ్ఞానమే కేంద్రంగా 21వ శతాబ్దంలో ప్రపంచ దేశాలు అగ్రగామిగా ఎదగడానికి ముందుకెళ్తున్న తరుణంలో యువత శక్తి సామర్థ్యాలు కీలకం కావాలి. ఈ దిశగా వివేకానందుని రచనలు, ఉపన్యాసాలు అత్యంత స్ఫూర్తిని, ప్రేరణను ఇచ్చి దేశభక్తిని, ఆత్మశక్తినీ జాగృతం చేసి ముందుకు నడిపిస్తాయనే భావంతో వారి జన్మదినమైన జనవరి 12న "జాతీయ యువజన దినోత్సవం" గా ప్రకటించుకున్నాం. స్వీయమోక్షానికి కాక మాతృదేశ పురోగతి కోసం, ఉజ్వల భవిష్యత్తు కోసం ధ్యానం చేసిన మహా త్యాగి, యువతకు ఆదర్శవంతుడు స్వామి వివేకానందుడు. "బలమే జీవనం, బలహీనతే మరణం... ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగు" అనే ధీరవచనాలతో ప్రేరణనూ, స్ఫూర్తినీ ఒసగే వివేకానందుని మాటలు దుర్బల మనస్కులైన నేటి యువతకు మార్గదర్శకత్వాన్ని నెరపుతాయనడంలో సందేహం లేదు. "నిన్ను నీవు ఉద్ధరించుకో లేదంటే ఏ శక్తీ నిన్ను కాపాడలేదు" అంటారు ఆయన. నిజ జీవితంలో నిజమైన వీరులూ, శూరులూ, ధీరులూ కావాలంటే జ్ఞానతేజం, శక్తిపుంజం, స్ఫూర్తికేంద్రమైన స్వామి వివేకానందుడే ఆదర్శం. సమస్యలను సముద్రపు ఉధృతిలా భావించకుండా నిర్భయంగా నీట అడుగిడినవాడే నిజమైన విశ్వవిజేత! ఓ యువతా మేల్కొనండి!

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- పాఠశాల విద్యా శాఖ: విద్యానైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు
- సూక్ష్మ చిత్ర కళకు ఏకాగ్రత చాలా అవసరం: సంపత్ కుమార్
- ఎప్‌సెట్ 2026-27: టి-సాట్ ప్రత్యేక శిక్షణా తరగతులు
- ఎస్సెస్సీ పోలీస్ కానిస్టేబుల్ జీడీ పోటీ పరీక్షలపై అవగాహన
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు
- కరంట్ అఫైర్స్: జనరల్ నాలెడ్జ్ - జనవరి 2026 ముఖ్యమైన తేదీలు
- నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల వివరాలు
- ఆరోగ్యమిత్ర: అధిక రక్తపోటు కిడ్నీ వైఫల్యానికి దారితీస్తుందా?
- రైతుమిత్ర: వేసవి పంటల్లో అధిక దిగుబడికి యాజమాన్య పద్ధతులు
- వ్యవసాయం: యాసంగి పంటల్లో సస్యరక్షణ పద్ధతులు
- టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు


## పాఠశాల విద్యా శాఖ: విద్యానైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు




పాఠశాల విద్యా శాఖ, ఎస్‌సిఈఆర్‌టి సంయుక్తంగా నిర్వహించిన ఎనిమిదవ తరగతి భౌతిక, రసాయనశాస్త్రం దిశా నిర్దేశ కార్యక్రమం శనివారం టి-సాట్ వేదికగా జరిగింది. కార్యక్రమంలో ఎస్‌సిఈఆర్‌టి విషయ నిపుణులు పాల్గొని పాఠ్యాంశ బోధన ఏవిధంగా జరగాలి, విద్యార్థులు చాప్టర్లను ఎలా అవగాహన చేసుకోవాలో వివరించారు. సివి. హరిక్రిష్ణ ఎస్‌సిఈఆర్‌టి, ఫ్యాకల్టీ ఒకటి నుండి పన్నెండు చాప్టర్ల వరకు ఉన్న పాఠ్యాంశాల స్వరూప స్వభావాలను వివరించారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు డి. భాస్కర్ మాట్లాడుతూ పన్నెండు చాప్టర్లలో ఉన్న ప్రశ్నల సరళి ఎలా ఉంటుంది, పరీక్షలకు ఏ విధంగా విద్యార్థులు సన్నద్ధం కావాలో వివరించారు. సిద్దిపేట, ఎస్ఆర్‌పి, వై. చిన బ్రహ్మయ్య మాట్లాడుతూ భౌతికశాస్త్రంలోని ఘర్షణ కీలకమైన పాఠ్యాంశమని, తదుపరి తరగతులలో కూడా కొనసాగుతుంది కాబట్టి విద్యార్థులు బాగా అధ్యయనం చేయాలని అన్నారు. నిజామాబాద్, ఎస్ఆర్‌పి, ఎ. లక్ష్మీనాథమ్ నాల్గవ పాఠ్యాంశం మెటల్స్ అండ్ నాన్ మెటల్స్ లోని ప్రధానాంశాలను వివరించారు.

### TG EAPCET

జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎప్‌సెట్ 2026 - 27...

Continued on page 02

### SSP

స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పోటీ పరీక్షల కోసం టి-సాట్ ప్రత్యేక...

Continued on page 03

### GENREAL STUDIES

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ నోటిఫికేషన్లు ఇస్తూండటం పరిపాటి. ఆ ది...

Continued on Page 04

### AROGYAMITHRA

చాలామందికి బ్లడ్ ప్రెషర్, కిడ్నీల మధ్య సంబంధముందని, ఒకవేళ రక్తపోటు ఉంటే కిడ్నీ పరీక్ష చేయించుకోవాలనే ధ్యాస ఉండద...

Continued on page 09

### RAITHUMITHRA

వేసవి కాలంలో ఏ ఏ పంటలు వేస్తే అధిక దిగుబడి సాధించవచ్చో దానికి కావాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వ్యవసాయ...

Continued on page 10

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## సూక్ష్మ చిత్ర కళకు ఏకాగ్రత చాలా అవసరం: సంపత్ కుమార్



పాఠశాల స్థాయిలో చదువుతున్నప్పుడే యధాలాపంగా మైక్రో ఆర్ట్ అలవడిందని సూక్ష్మ చిత్ర కళాకారుడు (Miniature Artist), ఇంటర్నేషనల్ అవార్డీ సూరారం సంపత్ కుమార్ అన్నారు. టి-సాట్ ప్రసారం చేసిన స్ఫూర్తి కార్యక్రమంలో సంపత్ కుమార్ మాట్లాడుతూ తనకు అలవడిన సూక్ష్మ చిత్ర కళలో నైపుణ్యాన్ని మెరుగు పరచుకోవడానికి తాను బ్యాచలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ డిగ్రీలో జాయిన్ అయానని పేర్కొన్నారు. మన భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని, వాస్తు శిల్పకళని మరువరాదనే ఉద్దేశ్యంతో తాను ఎక్కువగా ఆలయాలను సూక్ష్మ చిత్ర కళా రూపంలో చిత్రీకరిస్తున్నానని అన్నారు. సూక్ష్మ చిత్ర కళ చాలా ఏకాగ్రతతో చేయాల్సిన పని అనంటారు ఇండియా బుక్ ఆఫ్ రికార్స్, బ్రేవో బుక్ ఆఫ్ రికార్డ్స్, నేషన్ ప్రైడ్ అవార్డు గ్రహీత సంపత్ కుమారు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 12

- ప్రముఖ భారతీయ తత్త్వవేత్త స్వామి వివేకానంద జననం (1863). ఈ రోజును జాతీయ యువజన దినోత్సవంగా పాటిస్తారు.
- ప్రముఖ వైద్య శాస్త్రవేత్త, యల్లాప్రగడ సుబ్బారావు జననం – 1895
- పండిట్ మహాదేవ్‌శాస్త్రి జోషి (మరాఠీ రచయిత) జయంతి – 1906
- కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే మరణం – 2004
- కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎం. వీరప్ప మొయిలీ పుట్టినరోజు – 1940

## ఎప్‌సెట్ 2026-27: టి-సాట్ ప్రత్యేక శిక్షణా తరగతులు



జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎప్‌సెట్ 2026-27 పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థుల కోసం టి-సాట్ శిక్షణా తరగతులను ప్రసారం చేస్తున్నది. నిపుణుల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగ రూపొందించిన శిక్షణా తరగతులు నిపుణ, విద్య ఛానళ్ళలో రెండు సబ్జెక్టుల చొప్పున నాలుగు పాఠ్యాంశాలు ప్రసారమవుతాయి. జనవరి పన్నెండు నుంచి మే నెల రెండో తేదీ వరకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టులలో మొత్తం 450 పాఠ్యాంశాలు ప్రసారమవుతాయని టి-సాట్ సీఈఓ బోదనపల్లి వేణుగోపాల రెడ్డి ప్రకటనలో తెలియజేశారు. రోజూ ఉదయం ఏడు గంటలకు నిపుణ ఛానల్లో, రాత్రి ఏడు గంటలకు విద్య ఛానల్లో ఈ డిజిటల్ కంటెంట్ అందిస్తున్నటు సీఈఓ పేర్కొన్నారు. ఈ వారం ప్రసారమైన కంటెంట్ లో మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల లోని వివిధ అంశాలను సమగ్రంగా నిపుణులు బోధించారు.


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఎస్సెస్సీ పోలీస్ కానిస్టేబుల్ జిడి పోటీ పరీక్షలపై అవగాహన



స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పోటీ పరీక్షల కోసం టి-సాట్ ప్రత్యేక అవగాహన తరగతులను ప్రసారం చేస్తున్నది. నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారం అవుతున్న ఈ అవగాహన తరగతులను అభ్యర్థులు తమకు వీలైన సమయంలో వీక్షించేందుకు వీలుగా టి-సాట్ యూట్యూబ్, ఇతర యాప్ లలో నిక్షిప్తం చేయడం జరిగింది. గత వారం ప్రసారమైన కార్యక్రమాలలో జనరల్ ఇంగ్లీష్ లో డైరెక్ట్ అండ్ ఇండైరక్ట్ స్పీచ్, ప్రిపోజిషన్, కంజక్షన్ మొదలైన పాఠాలు ప్రసారమయ్యాయి. కరంట్ అఫైర్స్ లో ఇండియాకు మరియు ఆసియా, రష్యా, ఆఫ్రికా, ఇజ్రాయిల్, యుకె దేశాలతో గల సంభంధాలను వివరించారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో పై చార్ట్స్, మిక్స్చర్ అండ్ ఎలిగేషన్స్, ప్రిజమ్ అండ్ పిరమిడ్ మొదలైన పాఠాలను విశ్లేషించడం జరిగింది. జనరల్ ఇంటెలిజన్స్ లో ఫిగరల్ పేటర్న్, ఎంబెడెడ్ ఫిగర్స్ అండ్ ట్రెండ్స్ వంటి పాఠ్యాంశాలను బోధించారు.


## STAFF SELECTION COMMISSION

| |
|---|
| SSC GD \| Competitive General English - Question Tags(Part-2) \| T-SAT |
| SSC GD \| International Relations : India - Asian Nations (India - UAE) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude : Geometry - Congruence & Similarity Of Triangles (Part-2) \| T-SAT |
| SSC GD \| General Intelligence : Figural Analogy & Symbolic Operations \| T-SAT |
| SSC GD \| Competitive General English - Active Voice And Passive Voice \| T-SAT |
| SSC GD \| International Relations : India - Asian Nations (India - Iran) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude : Pie Charts \| T-SAT |
| SSC GD \| General Intelligence : Figural Pattern Folding & Completion \| T-SAT |
| SSC GD \| Competitive General English - Direct & Indirect Speech (Part-1) \| T-SAT |
| SSC GD \| International Relations : India - Asian Nations (India - Israel) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Mixtures And Alligations (Part-1) \| T-SAT |
| SSC GD \| General Intelligence - Embedded Figures & Trends \| T-SAT |
| SSC GD \| Competitive General English - Direct & Indirect Speech (Part-2) \| T-SAT |
| SSC GD \| International Relations : India - Asian Nations (India - Saudi Arabia, Japan, South Korea) |
| SSC GD \| Quantitative Aptitude - Mixtures and Alligations (Part-2) \| T-SAT |
| SSC GD \| General Intelligence - Figural Series \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| SSC GD \| Competitive General English - Direct & Indirect Speech (Part-1) \| T-SAT |
| SSC GD \| International Relations : India - Asian Nations (India - Israel) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Mixtures And Alligations (Part-1) \| T-SAT |
| SSC GD \| General Intelligence - Embedded Figures & Trends \| T-SAT |
| SSC GD \| Competitive General English - Direct & Indirect Speech (Part-2) \| T-SAT |
| SSC GD \| International Relations : India - Asian Nations (India - Saudi Arabia, Japan, South Korea) |
| SSC GD \| Quantitative Aptitude - Mixtures and Alligations (Part-2) \| T-SAT |
| SSC GD \| General Intelligence - Figural Series \| T-SAT |
| SSC GD \| Competitive General English - Spotting Errors - Noun \| T-SAT |
| SSC GD \| International Relations : Other Countries (India - usa) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Prism & Pyramid \| T-SAT |
| SSC GD \| General Intelligence - Problem Solving - Inequalities \| T-SAT |
| SSC GD \| Competitive General English - Spotting Errors - Adjective \| T-SAT |
| SSC GD \| International Relations : Other Countries (INDIA - RUSSIA) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Triangles & It's Various Kinds of Centres - Median & Centroid (P-1) |
| SSC GD \| Statistics - Introduction to Statistics (Part-1) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Preposition \| T-SAT |
| SSC GD \| International Relations : Other Countries (INDIA - AFRICA) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Triangles & It's Various Kinds of Centres - Median & Centroid (P-2) |
| SSC GD \| Statistics - Introduction to Statistics (Part-2) \| T-SAT |

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు




నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ నోటిఫికేషన్లు ఇస్తూండటం పరిపాటి. ఆ దిశగా జరుగుతున్న అనేక రకాలైన ఉద్యోగాల కోసం ఔత్సాహిక నిరుద్యోగులు నోటిఫికేషన్లు విడుదలైన నాటినుంచి చదవటం ప్రారంభిస్తారు. అలాగే పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, వీడియో పాఠాల కోసం లైబ్రరీలను, ఛానల్స్ ను వెతుకుతుంటారు. ఈ నేపథ్యంలో ఒకేచోట అన్నింటికి పరిష్కారం లభించేలా జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన ప్రతీరోజు నిపుణ, విద్య ఛానళ్ళలో అవగాహన తరగతులను ప్రసారం చేస్తున్నది. ఈ వారం పరిపాలన, భారతదేశ మధ్యయుగ చరిత్ర, తెలంగాణ జాగ్రఫీ మరియు తెలంగాణ ఎకానమీ పాఠ్యాంశాలపై నిపుణులు అవగాహన చేసిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Governance (Public Administration) - అర్థం ,ప్రాధాన్యత \| GS for all CE \| T-SAT |
| Indian History (Medieval India) - Naveena Cholulu (Part-1) \| General Studies For All CE \| T-SAT |
| Telangana Geography - తెలంగాణ వన్య మృగ సంరక్షణ \| General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Vyavasaya Rangam (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Medieval India) - Naveena Cholulu (Part-2) \| General Studies For All CE \| T-SAT |
| Telangana Economy - Vyavasaya Rangam (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Governance (Public Administration) - పరిపాలన - సుపరిపాలన \| General Studies for all Competitive Exams |
| Telangana Geography - వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు) పార్ట్ \| (1-General Studies for All CE \| T-SAT |
| Governance (Public Administration) - Civil Services \| General Studies for all Competitive Exams |
| Indian History (Medieval) - ఇస్లాం-అరబ్-తురుష్క దండయాత్రలు) పార్ట్ \| (1-General Studies for All CE |
| Telangana Geography - వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు) పార్ట్ \| (2-General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Vyavasaya Rangam (Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Governance (Public Administration)-వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన)p-1) \| General Studies for all CE |
| Indian History (Medieval) - ఇస్లాం-అరబ్-తురుష్క దండయాత్రలు) పార్ట్ \| (2-General Studies for All CE |
| Telangana Geography - తెలంగాణ నీటిపారుదల) పార్ట్ \| (1-General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Agriculture (Pashuposhana) (Part-4) \| General Studies for All CE \| T-SAT |
| Governance (Public Administration)-వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన)p-2) \| General Studies for all CE |
| Indian History (Medieval India)-Delhi Sultanulu - Banisa Vamsham (P-1) \| General Studies for All CE |
| Telangana Geography - తెలంగాణ నీటిపారుదల) పార్ట్ \| (2-General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Industries & Services (Part-1) \| General Studies for All Competitive Exams |
| Governance (Public Administration)-వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన)p-3) \| General Studies for all CE |
| Indian History (Medieval India)-Delhi Sultanulu - Banisa Vamsham (P-2) \| General Studies for All CE |
| Telangana Geography - Minerals (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| Telangana  Economy - Industries & Services (Part-2) \| General Studies for All Competitive Exams |
| Governance (Public Administration)-వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన)p-4) \| General Studies for all CE |
| Indian History (Medieval India) - Delhi Sultanulu -  Khilji Vamsham \| General Studies for All CE |
| Telangana Geography - Minerals (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |

## జనరల్ నాలెడ్జ్: జనవరి 2026 ముఖ్యమైన తేదీలు




సాధారణ పరిజ్ఞానాన్ని కలిగిస్తూ పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు ఉపయుక్తమైన రీతిలో జనరల్ నాలెడ్జ్ అంశాలతో కూడిన కంటెంట్ ను టి-సాట్ నెట్వర్క్ అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి నెలలో వచ్చే ముఖ్యమైన తేదీలు, వాటి వెనుకున్న ఆవశ్యకతలతో పాటు వాటిని ఎప్పుడు, ఎలా నిర్వహించుకుంటారు మొదలైన ఆసక్తికర సంఘటనలతో కూడిన అంశాలను ఇందులో తెలుసుకోవచ్చు.  ముఖ్యంగా జనవరి 1న జరుపుకుంటున్న ప్రపంచ కుటుంబ దినోత్సవం, లూయిస్ బ్రెయిలీ జన్మ దినాన్ని పురస్కరించుకుని జనవరి 4న జరుపుకుంటున్న ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం గురించి తెలుసుకోవచ్చు. వీటితో పాటు ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం విశిష్టతలను, ప్రతీ రెండు సంవత్సరాలకు జరుపుకునే ప్రవాసీ భారతీయ దివస్ గురించి తెలుసుకోవచ్చు. ఇంకా జాతీయ యువజన దినోత్సవం, మకర సంక్రాంతి, భారత సైనిక, జాతీయ స్టార్టప్, పరాక్రమ దివస్, జాతీయ బాలికా దినోత్సవాల గురించి కూడా తెలుసుకోవచ్చు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 13

- లిని కాంతా గుప్తా జన్మదినం ( ఒక విప్లవకారుడు, భాషావేత్త, పండితుడు,  కవి, తత్వవేత్త మరియు యోగి ) – 1889
- ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.మర్రి చెన్నారెడ్డి జయంతి – 1919
- గెలీలియో గెలీలీ బృహస్పతి యొక్క నాల్గవ ఉపగ్రహమైన కాలిస్టోను కనుగొన్నాడు – 1610
- లయన్స్‌క్లబ్' స్థాపకుడు మెల్విన్‌జోన్స్ జననం – 1879
- వాషింగ్టన్ నగరంలో నేషనల్ జాగ్రఫిక్ సొసైటీ స్థాపించబడింది – 1888
- గాంధీజీ తన చిట్టచివరి నిరాహారదీక్ష చేపట్టాడు. హిందూ, ముస్లిముల సమైక్యత కోరుతూ కలకత్తాలో ఈదీక్షకు పూనుకున్నాడు – 1948
- భారత వ్యోమగామి రాకేశ్ శర్మ పుట్టినరోజు - 1949


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

## ఉద్యోగాలు :

- వరంగల్ - నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జూనియర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- జమ్మూ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ లో ప్రాజెక్ట్ ఇంజినీర్, ఏవో, జూనియర్ ఎగ్జిక్యూటివ్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ ఆఫీసర్ తదితర పోస్టులు
- అస్సాం రైఫిల్స్ - స్పోర్ట్స్ కోటాలో రైఫిల్ మ్యాన్/రైఫిల్ ఉమెన్ (జనరల్ డ్యూటీ) పోస్టులు
- నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాలో డిప్యూటీ మేనేజర్(టెక్నికల్) పోస్టులు
- టెలి కమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ లో మైక్రోవేవ్ రిగ్గర్, ట్రాన్స్ లేటర్ పోస్టులు
- ముంబై - ఆదాయ పన్ను శాఖ కార్యాలయంలో ట్యాక్స్ అసిస్టెంట్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్(స్పోర్ట్స్ కోటా) పోస్టులు
- న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో సైంటిఫిక్ అసిస్టెంట్, అసిస్టెంట్ గ్రేడ్-1, టెక్నీషియన్ తదితర పోస్టులు
- పూణే – డీఆర్ డీవో హై ఎనర్జీ మెటీరియల్స్ రిసెర్చ్ ల్యాబొరేటరీలో ఇంటర్న్ షిప్ పోస్టులు
- గోవా షిప్ యార్డ్ లిమిటెడ్ లో ఎక్స్ పర్ట్/స్పెషలిస్ట్ పోస్టులు
- ఏసీఏఆర్ – ఇండియన్ అగ్రికల్చర్ ఇన్స్టిట్యూట్ లో సీనియర్ రీసెర్చ్ ఫెలో, ప్రాజెక్ట్ అసిస్టెంట్ తదితర
- కేరళ– హిందుస్థాన్ ఆర్గానిక్ కెమికల్స్ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్, టెక్నీషియన్ అప్రెంటిస్ పోస్టులు
- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ(ఫైనాన్స్) పోస్టులు
- ప్రసార భారతి.. భారత ప్రభుత్వ ప్రజా సేవా ప్రసార సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- హెచ్.సి.సి లైఫ్ కేర్ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ ట్రెయినీ(ఫైనాన్స్) పోస్టులు
- ఐసీఎంఆర్ - నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంప్లిమెంటేషన్ రిసెర్చ్ ఆన్ నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ లో ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్, ప్రాజెక్ట్ రిసెర్చ్ సైంటిస్ట్ పోస్టులు
- సికింద్రాబాద్ ఆర్ కే పురం - ఆర్మీ పబ్లిక్ స్కూల్ లో పీజీటీ, టీజీటీ, ప్రీ ప్రైమరీ టీచర్ తదితర పోస్టులు

"విద్య అనే మహావృక్షం వేళ్ళు చేదుగానూ అది అందించే ఫలాలు మధురంగానూ ఉంటాయి" – అరిస్టాటిల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

- సొసైటీ ఫర్ అప్లయిడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ అండ్ రీసెర్చ్ లో ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ సైంటిఫిక్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసోసియేట్ తదితర పోస్టులు
- ఇండియన్ ఎయిర్ ఫోర్స్ – అగ్నిపథ్ స్కీంలో అగ్నివీర్ వాయు (01/2027) బ్యాచ్ పోస్టులు
- హైదరాబాద్ రాజేంద్రనగర్ - నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ లో సీనియర్ కెపాసిటీ బిల్డింగ్ కన్సల్టెంట్, కెపాసిటీ బిల్డింగ్ కన్సల్టెంట్ పోస్టులు
- ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ లో డిప్యూటీ మేనేజర్, ఇంజినీర్, ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- యూకో బ్యాంక్ లో జనరలిస్ట్ అండ్ స్పెషలిస్ట్ పోస్టులు
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆఫీస్ అటెండెంట్ పోస్టులు
- కర్నూల్ - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్(ట్రిపుల్ ఐటీ డీఎం)లో ఫ్యాకల్టీ పోస్టులు
- గువాహటి – కాటన్ యూనివర్సిటీలో ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టులు

## ప్రవేశాలు:

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ- కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్(CUET-UG 2026)లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ ప్రవేశాలు
- ఇండియన్ నేవీలో 10+2(బీటెక్) క్యాడెట్ ఎంట్రీ స్కీం కోర్సులో ప్రవేశాలు

## చరిత్రలో ఈ రోజు జనవరి 14

- హిందూ పత్రికల వ్యవస్థాపకుల్లో ఒకరైన న్యాపతి సుబ్బారావు జననం – 1856
- దినకర్ బల్వంత్ దేవోధర్ జయంతి (భారత క్రికెట్ గ్రాండ్ ఓల్డ్ మ్యాన్) – 1892
- భారత దేశపు తొలి రిజర్వ్ బాంక్ గవర్నర్ సి.డి.దేశ్‌ముఖ్ జననం – 1896
- తెలుగు సినీ రచయిత , దర్శకుడు, హాస్య బ్రహ్మ జంధ్యాల జననం – 1951
- తెలుగు సినిమా కథా నాయకుడు శోభన్ బాబు జయంతి – 1937
- ప్రఖ్యాత తెలుగు సినీ నటుడు రావు గోపాలరావు జననం – 1937


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఆరోగ్యమిత్ర: అధిక రక్తపోటు కిడ్నీ వైఫల్యానికి దారితీస్తుందా?



చాలామందికి బ్లడ్ ప్రెషర్, కిడ్నీల మధ్య సంబంధముందని, ఒకవేళ రక్తపోటు ఉంటే కిడ్నీ పరీక్ష చేయించుకోవాలనే ధ్యాస ఉండదని నిమ్స్ నెఫ్రాలజీ విభాగం హెచ్ఓడి, సీనియర్ ప్రొఫెసర్ డా. శ్రీ భూషణ్ రాజు అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో "అధిక రక్తపోటు కిడ్నీ వైఫల్యానికి దారితీస్తుందా"? అనే అంశంపై డాక్టర్ మాట్లాడుతూ చాలా వరకు కిడ్నీ పైన అడ్రినల్ గ్రంధికి సంబంధించిన ట్యూమర్ల వలన గాని, లేదా కిడ్నీకి వెళ్ళే రక్తనాళాలకు సంబంధించిన కారణాల వలన రక్తపోటు వస్తుందని, అతి కొద్ది శాతంలో మాత్రమే కిడ్నీయేతర కారణాల వలన బిపి రావచ్చని పేర్కొన్నారు. అలాగే జన్యుపరమైన కారణాలు కూడా కిడ్నీ నుంచే ప్రారంభమవుతాయని అన్నారు. దైనందిన జీవితంలో రక్తపోటుకు సంబంధించి నివేదికలు రూపొందించుకోవాలని సూచించారు. ఆహారంలో ఉప్పు తగ్గించాలని, పండ్లు అధికంగా తీసుకోవాలని, పొటాషియం, కాల్షియం కలిగి ఉన్న పాలు, పెరుగు పదార్థాలను ఎక్కువగా తినాలని సూచించారు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 15

- అమెరికా కు చెందిన పాస్టర్, ఉద్యమకారుడు మార్టిన్ లూథర్ కింగ్ జననం – 1929
- ప్రముఖ హేతువాద రచయిత, సంఘసంస్కర్త త్రిపురనేని రామస్వామి జననం – 1887
- శ్రీలంకకు చెందిన ముత్తయ్య మురళీధరన్ టెస్ట్ చరిత్రలో 400 వికెట్లు సాధించిన వేగవంతమైన బౌలర్‌గా నిలిచాడు – 2002
- భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాన ఎన్నికల కమీషనర్ వి. ఎస్. రమాదేవి పుట్టినరోజు – 1934
- తెలుగు సినీ నటి భానుప్రియ పుట్టినరోజు – 1967
- మాజీ తాత్కాలిక ప్రధానమంత్రి గుల్జారీలాల్ నందా మరణం - 1998

"మనిషిలోని అత్యున్నత శారీరక, మానసిక, అధ్యాత్మిక శక్తులను బహిర్గతం చేయడమే విద్య" – గాంధీజీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# చరిత్రలో ఈ రోజు జనవరి 16

- ప్రముఖ సంఘసంస్కర్త, త్రిపురనేని రామస్వామి మరణం – 1943
- మహాదేవ్ గోవింద్ రనాడే (భారతీయ పండితుడు, సామాజిక సంస్కర్త మరియు రచయిత) మరణ వార్షికోత్సవం – 1901
- ప్రముఖ బెంగాలీ నవలా రచయిత మరియు కథా రచయిత శరత్ చంద్ర చటోపాధ్యాయ్ మరణం – 1938
- గోవింద చంద్ర దాస్ '(బెంగాలీ కవి మరియు రచయిత) జయంతి – 1855
- కల్పన చావ్లా, అంతరిక్షంలోకి పంపిన మొదటి భారతీయ-అమెరికన్ మహిళ – 2003
- ప్రముఖ రాజకీయ నాయకుడు మరియు మాజీ పార్లమెంటు సభ్యుడు ఎస్.జైపాల్ రెడ్డి జననం – 1942
- భారత దేశపు ఆర్థిక వేత్త ఎల్.కె.ఝా మరణం – 1988
- భారతీయ సినీ నటుడు కబీర్ బేడీ పుట్టినరోజు – 1946

## రైతుమిత్ర: వేసవి పంటల్లో అధిక దిగుబడికి యాజమాన్య పద్ధతులు



వేసవి కాలంలో ఏ ఏ పంటలు వేస్తే అధిక దిగుబడి సాధించవచ్చో దానికి కావాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. ఫిరోజ్ షాహానా తెలియజేశారు. ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో వేసవి పంటల్లో అధిక దిగుబడికి సమగ్ర యాజమాన్య పద్ధతులు అనే అంశంపై మాట్లాడుతూ వేసవి పంటల్లో ఎదురయ్యే సమస్యల గురించి తెలిపారు. అలాగే వేసవి పంటల్లో విత్తనోత్పత్తి ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, పంటల సాగులో వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు, నీటి సస్యరక్షణ యాజమాన్యం పద్ధతులు, జాగ్రత్తలపై వివరించారు. అదేవిధంగా పంట పొలాల్లో రసాయన మందులు వాడే ముందు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని రైతులకు సలహాలు, సూచనలు అందించారు.


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు జనవరి 17

- బెంజెమిన్ ఫ్రాంక్లిన్ జన్మదినం (పెన్సిల్వేనియా 6 వ అధ్యక్షుడు) – 1706
- తెలుగు సినీనిర్మాత, దర్శకుడు, నటుడు మరియు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత ఎల్.వి.ప్రసాద్ జననం – 1907
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సుధీర్ఘకాలం పాటు పనిచేసిన జ్యోతిబసు మరణం – 2010
- తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినిమా నటుడు, ఎం.జి.రామచంద్రన్ జననం - 1917

### వ్యవసాయం: యాసంగి పంటల్లో సస్యరక్షణ పద్ధతులు



యాసంగి పంటల్లో చీడపీడలు, తెగుళ్ళ నివారణకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని లేదంటే దిగుబడులపై ప్రభావం చూపుతుందని రాజేంద్రనగర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంటమాలజీ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డా. వి. లక్ష్మీ నారాయణమ్మ అన్నారు. టి-సాట్ వేదికగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రసారమైన వ్యవసాయ కార్యక్రమంలో "వివిధ యాసంగి పంటల్లో పాటించవలసిన సస్యరక్షణ పద్ధతులు" అనే అంశంపై రైతులు అడిగిన ప్రశ్నలకు డా. లక్ష్మీ నారాయణమ్మ పలు సలహాలు, సూచనలు అందించారు. ముఖ్యంగా వరి, చెరకు, మామిడి, వంగ, బెండకాయ, బీర, పొద్దు తిరుగుడు మొదలైన పంటలలో ఎటువంటి నష్టాలు కలుగుతాయి, ఆశించే పురుగులు, వచ్చే తెగుళ్ళు వివరిస్తూ వాటి నివారణకు తగిన ఎరువుల యాజమాన్యాన్ని గురించి సమగ్రంగా వివరించారు. ప్రధానంగా విత్తన దశ నుండి పంటలు కోత దశ వరకు ఉన్న వివిధ దశల్లో ఎలాంటి మందులు వాడాలో కూడా వివరించారు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 18

- ఆంధ్ర ప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి, నందమూరి తారక రామారావు మరణం – 1996
- మహాదేవ్ గోవింద్ రనాడే (భారతీయ పండితుడు, సామాజిక సంస్కర్త మరియు రచయిత) జన్మదినం – 1842
- ప్రముఖ కవి హరి వంశ రాయ్ బచ్చన్ మరణం – 2003
- భారత పార్లమెంటు భవనం ప్రారంభించబడింది – 1927
- భారత క్రికెట్ ఆటగాడు వినోద్ కాంబ్లి పుట్టినరోజు – 1972
- భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అపర్ణా పోపట్ పుట్టినరోజు – 1978
- సుప్రసిద్ధ సంగీత విద్వాంసుడు సుందరం బాలచందర్ జననం - 1927

"తప్పును తరిమి, సత్యాన్ని అన్వేషించడమే విద్య" – సోక్రటీస్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

జనవరి 19thRythumithra

04:00PM – 05:00PM

జనవరి 21st Saagu Chattalu

04:00PM – 05:00PM

జనవరి 22nd MANO MITHRA

04:00PM – 05:00PM

జనవరి 23rd Aarogya Mithra

04:00PM – 05:00PM

జనవరి 24th Vyavasayam

04:00PM – 05:00PM

జనవరి 25th Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జనవరి 20th<br>Horticulture<br>04:00PM – 05:00PM<br>జనవరి 19 నుంచి జనవరి 25 వరకు<br>VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>జనవరి 19 నుంచి జనవరి 25 వరకు<br>OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br>జనవరి 19 నుంచి జనవరి 25 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM<br>03:00PM – 04:00PM<br>జనవరి 19 నుంచి జనవరి 25 వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM | జనవరి 19 నుంచి జనవరి 25 వరకు SSC CONSTABLE GD<br>05:00AM – 05:30AM<br>05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM<br>06:30AM – 07:00AM<br>జనవరి 19 నుంచి జనవరి 25 వరకు TG EAPCET 2026<br>07:00AM – 08:00AM<br>08:00AM – 09:00AM<br>జనవరి 19 నుంచి జనవరి 25 వరకు SIET<br>09:30AM - 10:00AM<br>10:00AM - 10:30AM<br>12:00PM - 12:30PM<br>01:30PM - 02:00PM<br>02:00PM - 02:30PM<br>03:00PM - 03:30PM<br>03:45PM - 04:15PM<br>జనవరి 25th AAROGYAMITHRA 11:00AM - 12:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జనవరి 19 నుంచి జనవరి 25 వరకు | జనవరి 25th MANOMITHRA |
| DR. BRAOU | 12:00PM – 01:00PM |
| 02:00PM – 03:00PM | జనవరి 19 నుంచి జనవరి 25 వరకు DR. BROAU |
| జనవరి 19 నుంచి జనవరి 25 వరకు | 12:30PM – 01:30PM |
| SSC CONSTABLE GD | జనవరి 19 నుంచి జనవరి 25 వరకు CURRENT AFFAIRS |
| 05:00PM – 05:30PM | 03:10PM – 03:35PM |
| 05:30PM – 06:00PM | జనవరి 19 నుంచి జనవరి 25 వరకు |
| 06:00PM – 06:30PM | GS FOR ALL COMPETITIVE EXAMS |
| 06:30PM – 07:00PM | 05:00PM - 05:30PM |
| జనవరి 19 నుంచి జనవరి 25 వరకు | 05:30PM - 06:00PM |
| TG EAPCET 2026 | 09:00PM - 09:30PM |
| 07:00PM – 08:00PM | 09:30PM - 10:00PM |
| 08:00PM – 09:00PM | జనవరి 19 నుంచి జనవరి 25 వరకు |
| | OSMANIA UNIVERSITY |
| | 10:00PM – 11:30PM |
| | జనవరి 19th Spoorthy |
| | 07:00PM – 08:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live

You Tube Subscribe LIKE US ON facebook Follow us on X

https://www.youtube.com/tsatnetwork https://www.facebook.com/tsatnetwork https://www.x.com/tsatnetwork

SUBSCRIBE NOW

GET IT ON Google Play DOWNLOAD ON THE App Store

Sri BODANAPALLY VENUGOPAL REDDY, CEO, T-SAT Network, Department of IT E&C, Government of Telangana State

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET